www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 17 మే 2023
5
చిత్తూరు

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి శాస్త్రి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఏపిబిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ అపెన్స ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమ ఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కపిల్ తీర్థం అధ్యక్షుడైన డి కృష్ణమూర్తి శాస్త్రి నియమించబడ్డారు. తిరుపతి జీవకోనలోని లలితా త్రిపుర సుందరి దేవాలయ అ ర్చకులు గురురాజా బట్టాని ఆంధ్ర ప్రదేశ్ అపెన్స ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం ఈసీ మెంబర్గా మంగళవారం నెల్లూరు టౌన్ హాల్లో జరిగిన రాష్ట్ర వర్గ విస్తరణ సందర్భంగా నియమించబడ్డారు.

త్రైమాసిక పన్ను ఉపసంహరించుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రవాణా వాహనాలపై విధించిన త్రైమాసిక పన్ను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మంగళ వారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ త్రైమాసిక పన్ను విధించడంతో రవాణా రంగం కుదేలవడంతోపాటు ధరలు పెరిగి ప్రజలపై అదనపు భారం పడుతుందన్నారు. కరోనా వల్ల ఈ రంగంపై ఆధారపడ్డ ఎం తోమంది ఉపాధి కోల్పోయి, అప్పుల పాలయ్యారు. కోలుకోవడానికి తగిన సహాయం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సెస్సులు, పన్నులు విధిస్తూ మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నదని వాపోయారు. గ్రీన్ ట్యాక్స్ను పక్క రాష్ట్రాల్లో రూ.200, 500 వసూలు చేస్తుంటే మన రాష్ట్రంలో దాన్ని కూడా భారీగా పెంచి రూ.వేలల్లో వసూలు చేస్తున్నారన్నారు. లేబర్ సెస్సు అదనపు భారంగా మారిందని తెలిపారు. త్రైమాసిక పన్ను 30 శాతం విధించడంతో వాహన యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. రవాణా వాహనాలపై పన్నులు వేయడంతో ప్రజల నిత్యావసరాల ధరలపైన నేరుగా ప్రభావం చూపుతుందని, అటు వాహన యజమాను లకు, ఇటు ప్రజలకు నష్టదాయకమైన ఈ త్రైమాసిక పన్నును ఉపసంహరించు కోవాలని లేకుంటే రద్దు చేసే వరకు అందరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

సచివాలయం తనిఖీ

వార్డు సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈఓ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో గల రంగాచ్చారి వీధి వార్డు సచివాలయంను మంగళవారం జడ్పీ సీఈఓ పి.ప్రభాకర రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సచివా లయంలో డిస్ప్లే చేసిన సంక్షేమ పథకాలు, అర్హులైన లబ్ధిదారుల జాబితాను పరిశీలించి, అప్డేటెడ్ లిస్టును, వాల్ పోస్టర్లను డిస్ప్లే బోర్డులో ఉంచాలని వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వార్డు సచివాలయంలోని ఆన్లైన్, ఆఫ్ లైన్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఎంట్రీస్, మూవ్ మెంట్ రిజిస్టర్ నందు క్యాం పు వివరాలను వెంటనే నమోదు చేయాలని వార్డు సిబ్బందికి తెలియజేశారు. రోజు వారీ స్పందన, గ్రీవెన్స్లను వెంటనే పరిష్కరించి, విధులలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బం దిని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగుచర్యలు తీసుకోవా లని, వైఎస్సార్ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి, పూర్తి చేయాలని వార్డు సచివాలయ సిబ్బందిని కోరారు.

టీటీడీ జూనియర్ కళాశాలల్లో ...

17 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంక టేశ్వర జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీటీడీ విద్యా శాఖాధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. మే 17 నుంచి జూన్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు 'అడ్మిషన్.తిరుమల.ఆర్గ్' వెబ్సైట్ను ఓపెన్ చేసిన వెంటనే " స్టూడెంట్ మాన్యువల్ ఇన్ ఇంగ్లీష్" లేదా "స్టూడెంట్ మాన్యు వల్ ఇన్ తెలుగు" రెండు బాక్సులు కనిపిస్తాయి. విద్యార్థులు తమకు కావాల్సిన బాక్స్ పైన క్లిక్ చేయాలి. అందులో దరఖాస్తు చేసే విధానాన్ని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలి. అనంతరం ఇంటర్మీడియేట్ కోర్సుకు జూనియర్ కాలేజీని ఎంపిక చేసు కుని క్లిక్ చేయాలి. క్లిక్ చేయగానే స్క్రీన్ పై ఇంగ్లీషు, తెలుగు అనే బాక్సులు కనిపి స్తాయి. తమకు కావాల్సిన బాక్స్ పై క్లిక్ చేయగానే టీటీడీ ఆధ్వర్యంలోని రెండు జూని యర్ కళాశాలల్లో ఉన్న గ్రూపులు, వాటిలోని సీట్లు, ప్రవేశానికి అర్హతలు, సీట్ల భర్తీ విధానం, మార్గదర్శకాలు తదితర వివరాలు కనిపిస్తాయని వెల్లడించారు. విద్యార్థులు నమోదు చేసిన వివరాల ప్రకారం గ్రూపుల వారీగా ప్రతిభ, రిజర్వేషన్ ఆధారం గా ఆయా కళాశాలల్లో సీటు తాత్కాలికంగా ఆన్లైన్లో కేటాయించి, విద్యార్థులకు ఎస్ఎంఎస్ పంపుతారు. సీటు పొందిన విద్యార్థి ధృవీకరణ పత్రాలను అధికారులు వారి సిస్టమ్లోకి అప్లోడ్ చేస్తారు. విద్యార్థి ధృవీకరణ పత్రాలలోని వివరాలు సరిగాలే కున్నా.. ఆన్లైన్లో సరిపోల్చుకున్నా (టాలీకాకున్న) సీటు రద్దు కావడంతోపాటు సిస్టమ్ నుండి ఆటోమేటిక్గా సదరు దరఖాస్తు రద్దు అవుతుందన్నారు. అడ్మిషన్.తిరుమల. ఓఆర్జీ వెబ్ సైట్ ను ఓపెన్ చేయగానే స్క్రీన్పై హెల్ప్లైన్ నంబర్లు అనే బాక్స్ ఉంటుంది. అక్కడ క్లిక్ చేస్తే సంబంధిత అధ్యాపకుల ఫోన్ నంబర్లు ఉంటాయి. వీటితో ఆయా అంశాలలోని సందేహాలను నివత్తి చేసుకోవచ్చని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో ఇందుకు సంబంధించి సంబంధిత శాఖ ల ద్వారా పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సంబంధిత అంశాల పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారు లతో, నగరి, కుప్పం ఆర్డీఓలు, మున్సిపల్ కమిష నర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావర ణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరి మీద కలదని, ఇందుకు సమిష్టిగా కషి చేద్దామ న్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మనం పాటించవలసిన నియమాలు తదితర అంశాలకు సంబంధించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన పెంచేలా సంబంధిత శాఖలు కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పర్యావరణానికి అనుకూ లంగా మన జీవన విధానాన్ని మార్పు చేసు కోవ డం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వడం, నీటి వధాను అరికట్టడం, నీటి యాజమాన్య పద్ధతు లపై అవగాహన కల్పించడం, సామాజిక అడవుల పెంపకం, విద్యార్థులకు పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేయడం, గాలి కాలుష్య నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన పెంపొందిం చడం, ప్లాస్టిక్ వాడటం వల్ల కలుగు నష్టాలు

పర్యావరణ పరిరక్షణపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

తెలియజేయడం ఇలా పలు అంశాలపై సంబంధిత శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వ హించాలన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను సంబంధిత వెబ్సైట్ నందు అప్లోడ్ చే యాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పర్యా వరణాన్ని కాపాడు కునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ నేటి ప్రజల జీవన విధానం పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండేలా మార్పుచేసుకోవాలని, తద్వారా పర్యావరణాన్ని కా పాడుకోగలమన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ నరేంద్ర బాబు, ఏఈ మదన్మోహన్ రెడ్డి, డీఈఓ విజయేంద్రరావు, డిపిఓ లక్ష్మి, చిత్తూ రు, నగరి, కుప్పం ఆర్డిఓలు రేణుకా, సుజన, శివయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణ, ట్రాన్స్కో ఈఈ శ్రీహ రి, నెట్క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ ముని కష్ణారెడ్డి, అబ్దుల్ గయాజ్, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు జూన్ నెలాఖరుకు పూర్తి చేయాలి

పట్టణ ప్రాంతాలలోని టిడ్కో గృహాలకు సంబంధించిన పనులను జూన్ నెలాఖరుకు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచి వాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లతో టిడ్కో గహాలకు సంబం ధించిన పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ టిడ్కో గృహాల పనులు చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్లు పనులలో వేగం పెంచి, నాణ్యతతో ప నులను పూర్తి చేయాలన్నారు. ఈ గహాల సము దాయం వద్ద అప్రోచ్ రోడ్లు, నీటి వసతి, ప్రహరీ గోడల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన రుణ సౌకర్యమును మెప్మా అధికారులు బ్యాంకుల్లో ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలి

యువతకు ఉపాధి కల్పించే దిశగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ డిఆర్డిఎ, జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో యువతకు ఉపాధి కల్పించేలా తీసుకోవలసిన చర్య లపై డిఆర్డిఎ జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ అధి కారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని యువతకు ఉపాధి దిశగా బహుళ జాతి కంపెనీల తో సంప్రదించి వారికి అవసరమైన మానవ వనరు ల నిమిత్తం తగిన అర్హతలతో కూడిన యువతను ఎంపిక చేసుకుని ఇందుకు అవసరమైన జాబ్ మేళా నిర్వహణకు సన్నద్ధం కావాలని ఈ విషయంలో శ్రీసిటీలో గల వివిధ బహుళ జాతి కంపెనీలతో సంప్రదించాలని తెలిపారు.

నగరంలో గంగజాతర కోలాహలం

గిరింపేట జాతరలో తొలిపూజ చేస్తున్న ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు

సంత పేట జాతరలో వైకాపా నాయకులు భూపేష్ గోపినాథ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని పలు ప్రాంతాల్లో గంగజాతర కోలాహలం నెలకొంది. నగరంలో బజారు వీధిలో ఏర్పాటు చేసిన గంగమ్మకు వంశపారంపర్య ధర్మకర్త సికె బాబు దంపతులు మంగళవారం తొలిపూజ చేసి జాతరను ప్రారంభించారు. గిరింపేటలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖరన్ నేతృత్వంలో నిర్వ హించిన జాతరను చిత్తూరు ఎంఎల్ ఎ ఆరణి శ్రీనివాసులు తొలిపూజతో ప్రారంభించారు. కొంగారెడ్డిపల్లిలో డిప్యూటీ మేయర్ రాజేష్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గంగజాతర లో ఎపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్ విజయా నందరెడ్డి తొలిపూజ చేశారు. నగరంలో దొడ్డిపల్లి, తేనబండ, సాంబయ్య కండ్రిగ ఇతర ప్రాంతాల్లో ఘనంగా గంగజాతర ప్రారంభమైంది. ఎపిఎస్ఆర్టిసి వైస్ ఛైర్మన్ విజయా నందరెడ్డి గాంధీ విగ్రహం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి నడివీధి గంగమ్మకు సారె సమ ర్పించారు. నగరంలో పలు ప్రాంతాల్లో జాతర కోలాహలం కనిపించింది. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చిత్తూరు డిఎస్పి శ్రీనివాసమూర్తి నేతృత్వంలో పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. గ్రామ దేవత అనుగ్రహంతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఇందుకోసం గంగజాతరను నిర్వహిస్తున్నట్లు తెలి పారు. గంగజాతర తొలి రోజు అంబలితో, భక్తులు వివిధ వేషధా రణలతో మొక్కులు తీర్చుకున్నారు.

నడివీధి గంగమ్మకు తొలిపూజ చేస్తున్న మాజీ ఎంఎల్ఎ సికె బాబు

మత్స్యభరోసా రూ.364.70 లక్షలు లబ్ది

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి బాపట్ల జిల్లా నిజాంపట్నం నుంచి మంగళవారం ప్రారంభించారు. సముద్రంపై వేటకు వెళ్లే రాష్ట్రవ్యాప్తంగా 1,23,519 మందికి వేట నిషేధ సమయంలో ఒక్కో కుటుంబానికి 10వేల చొప్పున ఆర్థిక సాయాన్ని 123.52 కోట్లు అందించారు. దీంతోపాటు ఒఎన్జిసి సంస్థ పైప్లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన కోనసీం, కాకినాడ జిల్లాల్లోని 23,458మత్స్యకార కుటుంబాలకు అందిస్తున్న దాదాపు 107.91 కోట్లు వెరశి 231 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారు. ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్, సంబంధిత అధికారులు, మత్స్యకార లబ్దిదారులతో కలిసి వీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3,647 మంది లబ్ధిదారుల ఖాతాలకు 364.70 లక్షలను ఖాతాలకు జమ చేశామన్నారు. కోట మండలంలో 176 మందికి రూ.17.60 లక్షలు, చిల్లకూరు మండలంలో 813 మందికి రూ. 81.30 లక్షలు, వాకాడు మండలంలో 1045 మందికి రూ. 104.5 లక్షలు, తడ మండలంలో 1613 మందికి రూ. 161.30 లక్షలు లబ్ధి చేకూరుతోందని అన్నారు. జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీనివాస్ నాయక్, మత్స్యకార ప్రతినిధులు దుగ్గరజపట్నం మహీంద్ర, కోట నాగరాజు, తుప్లిపాలేం వెంకటేశ్వర్లు, చిల్లకూరు పోలయ్య, కిరణ్, మత్స్యశాఖ ఏడి చాంద్ బాషా, కోస్టల్ ఎఫ్డిఓ రెడ్డి నాయక్, ఎఫ్డిఓ వెంకట రమణ, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద బోట్లు కొనేందుకు ఎంపి నిధులు

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం వాకాడు మండలం తూపిలిపాలెం, దుగరాజపట్నం, జమీన్ కొత్తపాలెం పంచాయితీలకు చెందిన మత్స్యకారులు తిరుపతి లోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ గురుమూర్తిని కలిసారు. ఈ సందర్భంగా వారికి సంబందించిన పలు సమస్యలను ఎంపీ గురుమూర్తికి ఏకరువు పెట్టారు. ప్రధానంగా చేపల వేట విషయంలో తమిళనాడు మత్స్యకారులు స్పీడ్ బోట్లలో వచ్చి మన మత్స్య సంపదను అక్రమంగా చొరబడి దోచుకొంటున్నారని, చిన్న చిన్న పడవలు కలిగిన తాము వారిని నిలువరించడం తమ శక్తికి మించిన పని అవుతుందని అన్నారు. తమ జీవనం ప్రధానంగా చేపల వేటపై ఆధార పడి ఉన్నందువలన ఈ సమస్య పరిష్కారానికి సహకరించాలని ఎంపీని కోరారు. ఈ విషయంపై ఫిషరీస్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ చైర్మన్ అనిల్ బాబుతో మాట్లాడగా తమిళ మత్స్యకారులను నిలువరించేందుకు రెండు పెద్ద బోట్లని కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలవగా కేటాయించిన నిధులు సరిపోవని ఎవరూ ముందుకు రాలేదని తెలిపారు. అందుకు ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ అవసరమైన నిధుల్ని ఎంపీ నిధుల నుంచి అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తూపిలి పాలెం గ్రామానికి బస్సు సౌకర్యం లేదని తెలుపగా వెంటనే ఎంపీ గురుమూర్తి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ తో మాట్లాడి వెను వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. తీర ప్రాంత గ్రామాలలో రోడ్లు, మంచి నీటి సౌకర్యం వివరాలను వారినడిగి తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయిలో మిషన్ లైఫ్ కార్యక్రమాలు: కమిషనర్

మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని సిబ్బందికి వివరిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగర పరిధి లోని మిషన్ లైఫ్ 2022-23 కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో విజయవం తంగా నిర్వహించాలని నగర కమిష నర్ జె అరుణ చెప్పారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వ హిస్తున్న మిషన్ లైఫ్ 2022-23 కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు నిర్దేశించిన ఏడు విభా ల్లోని 75 వ్యక్తిగత జీవన చర్యలను నగరపాలక సంస్థ పరిధిలో విజయ వంతంగా నిర్వహించడంపై సంబంధిత విభాగాల అధికారులతో మంగళవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్, మెప్మా, ప్రణాళిక విభాగం పరిధిలో నిర్దేశించిన 75 వ్యక్తిగత జీవన చర్యలకు సంబంధించి కార్యక్రమాలను సంబంధిత వార్డు కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. ప్రతి అంశం పైన నిర్దేశించిన ప్రమాణాల మేరకు ఫోటోలు తీయాలన్నారు. మిషన్ లైఫ్ 2022-23 కార్యక్రమం లక్ష్యాలు, ఉద్దేశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రామకష్ణుడు, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో డా. లోకేష్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి: ఎఎల్ఒ

కోళ్లఫారంలో కార్మికుల పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న కార్మికశాఖ అధికారులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికులు, ఇటుకబట్టీలో పని చేసేవారికి, అనేక రంగాల్లో పని చేస్తున్న కార్మికులు వడదెబ్బకు గురికాకుండా యజమానులు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఎండలో పని చేసే కార్మికులను జంబో గొడుగులు ఇవ్వాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓంకార్రావు, సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు కోరారు. మంగళవారం చిత్తూరు పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్న కార్మికుల స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పని ప్రదేశాల్లో కార్మికులు స్థితి గతులను పరిశీలించి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న తరుణంలో ఎండ వేడిని తట్టుకొనేలా యజమానులతో మాట్లాడి కార్మిక సంక్షేమం కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆందుబాటులో ఉంచుకోవాలని కోరిన్నట్లు తెలిపారు. కార్మికశాఖ విజ్ఞప్తిపై యజమాన్యాలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

శ్రమజీవులపై రాజకీయ కక్షసాధింపు చర్యలు వైఎస్ఆర్కాంగ్రెస్ హయాంలో ఎక్కువయ్యాయి. తమకు కావాల్సిన వారిని నియమించుకునేందుకు 23 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికురాలిగా (వంటమ్మ)గా పనిచేస్తున్న వజ్రమ్మను కుట్రపూరితంగా తొలగించారు. తమకు కావాల్సిన వారిని హడావిడిగా నియమించేశారు.. గత 22 రోజులుగా వజ్రమ్మ నిరసన దీక్ష చేస్తూనే ఉన్నా ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. గ్రామం బాగోగులపై ప్రశ్నించినందుకే కక్షసాధింపుగా వజ్రమ్మను కావాలనే ఉన్నతాధికారులు తెల్లకాగితంపై సంతకం చేయించుకుని కుట్రపూరితంగా తొలగించారని సిఐటియు శ్రేణులు మండిపడుతున్నాయి. వజ్రమ్మకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఓ దళిత కుటుంబంపై కక్షసాధింపు మంచిది కాదని మండిపడుతున్నారు.

23ఏళ్లుగా పనిచేస్తున్న 'వంటమ్మ'ను తొలగింపు

22 రోజులుగా ఆందోళన చేస్తున్నా పట్టని వైనం

'అధికార' యంత్రాంగం కక్ష సాధింపు చర్యలు

'వజ్రమ్మ' పై కక్ష ఎందుకు..?

ప్రజాశక్తి - ఓజిలి

వజ్రమ్మ వంటమ్మగా పనిచేస్తున్నది రోజులో, వారాలో, నెలలో, ఏడాదో కాదు.. ఏకంగా 23 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తోంది. అయితే ఇన్ని సంవత్సరాలు ఆమె వంటను ఇష్టంగానే విద్యార్థులు తిన్నారు. మరి సడన్గా ఆమె భోజనం బాగోలేదని సర్పంచి దగ్గర ఎందుకు లెటర్ తెప్పించుకుని ఉన్నపళంగా ఉద్యోగం ఊడబెరికారో ఆ ఉన్నతాధికారులకే తెలియాలి. పున్నేపల్లి దళితవాడలో గత 70 ఏళ్ల క్రితం నుండి సర్వే నంబర్ 97లో మైలారి పెంచలయ్య, మైలారి సుబ్రమణ్యంలు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నప్పటికీ వీరి ఇంటి వద్దనే కావాలనే అంగన్వాడీ భవనాన్ని ఏర్పాటుకు సిద్ధం చేశారు. ప్రభుత్వ భవనం నిర్మిస్తున్న స్థలంలో దశాబ్దాలుగా గ్రామస్తులంతా శుభకార్యాలకు ఆ స్థలాన్ని వాడుకునేవారు. గ్రామస్తుల శు భకార్యాలకు వాడుకునే స్థలంలో ప్రభుత్వ స్థలం ఏర్పాటు చేస్తే ఎలా? అని వజ్రమ్మ దంపతులు అడ్డుపడ్డారు. దీంతో కక్షసాధింపుగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ప్రాథమికోన్నత పాఠశాలలో గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న వజ్రమ్మను విధుల్లో నుంచి తొలగించేందుకు సర్పంచి ద్వారా వజ్రమ్మ సక్రమంగా పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం లేదని ఫిర్యాదు చేయించారు. ఈ ఫిర్యాదుపై అత్యుత్సాహం చూపిన విద్యాశాఖ అధికారులు వజ్రమ్మతో తెల్లకాగితంపై సంతకాలు చేయించుకుని ఎటువంటి సమాచారం తెలియజేయకుండా ఆమెను అకారణంగా విధుల్లోనుంచి తొలగించారు. సర్పంచి ఫిర్యాదు ఆధారంగా విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టాల్సిన అధికారులు ఆ కోణంలో దర్యాప్తు చేయకుండానే మైలారి వజ్రమ్మను తొలగించేశారు. అధికార పార్టీకి సానుకూలంగా ఉన్న వారిని విద్యాకమిటీ ద్వారా నియమించేశారు. ఎటువంటి కారణం లేకుండా వజ్రమ్మను అకారణంగా తొలగించడంతో సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 22 రోజులుగా మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట వజ్రమ్మ దీక్ష చేస్తూనే ఉంది. వజ్రమ్మను విధుల్లోకి తీసుకోవాలని పలు కార్మిక సంఘాల ఆమెకు సంఘీభావం ప్రకటిస్తున్నాయి. శాంతియుతంగా నిరసన చేపడుతున్న తనను రాజకీయ పలుకుబడితో బెదిరింపులకు పాల్పడుతున్నారని వజ్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

అకారణంగా విధుల్లోనుంచి తొలగించారు : వజ్రమ్మ, వంటమ్మ

గత 22 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభం నుండి పున్నేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు రుచికరమైన భోజనం వండి పెడుతున్నాను. నాపై రాజకీయ కక్షకు దిగి లేనిపోని ఆరోపణలు సష్టించారు. విద్యాశాఖ అధికారిణి నీకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని నమ్మబలికి తెల్ల కాగితంపై సంతకాలు చేయించుకుని అకారణంగా తొలగించారు. ఇది ఎక్కడ అన్యాయమని ప్రశ్నిస్తే నువ్వు రాజీనామా చేసావు కదా అందుకే తొలగించామని తెలియజేస్తున్నారు. నాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గత 22 రోజులుగా మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నాను. న్యాయం జరిగేంత వరకూ పోరాడతాను.

రాజకీయ కక్షతో తొలగించారు : ఎస్.ముకుంద, సిఐటియు

వ్యక్తిగత రాజకీయ కక్షలతో ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా మైలారి వజ్రమ్మను అకారణంగా తొలగించారు. గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న వజ్రమ్మ పట్ల ఎటువంటి కారణాలు లేకపోయినా స్థానిక రాజకీయ కారణాలతో తొలగించడం సమంజసం కాదు. దీనిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయనున్నాం. వజ్రమ్మ విధుల్లోకి తీసుకోకపోతే సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధతం చేస్తాం.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-కార్వేటినగరం: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కనికాపురం గ్రామానికి రూ.4 లక్షల విలువైన గ్రావల్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ గతంలో టీడీపీ అధికారం ఉన్నంత కాలం గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు ఏర్పాటు చేయడంలో విఫలమైందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 4 సంవత్సరాల్లోనే ప్రతి గ్రామానికి సీసీ, బీటీ రోడ్లు ఏర్పాటు చేసి బస్సు సౌకర్యాలు కల్పించిన ఘనత అధికార ప్రభుత్వానికే చెందుతుందన్నారు. అనంతరం ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక కలగా మిగిలిన రోడ్డును ఎంపీపీ నిధులతో రైతులకు, గ్రామస్తులకు ఉపయోగపడేలా నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన మురళీ, ఏఈ సుగుణాకర్, సర్పంచ్ శీలారాణి, ఎంపీటీసీ విమల, మాజీ ఎంపీటీసీ జేమ్స్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీది కబ్జాల ప్రభుత్వం: సర్పంచ్

ప్రజాశక్తి-గుడిపల్లి: తెలుగుదేశం పార్టీది కబ్జాల ప్రభుత్వమని కుప్పిగని పల్లి సర్పంచ్ రామ్మూర్తి అన్నారు. మంగళవారం సర్పంచ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం తెలుగుదేశం మండల నాయకులు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పంచాయతీలో అవినీతి జరిగిందంటూ తనను విమర్శించారన్నారు. అభివద్ధి ఈ ప్రభుత్వంలో ఎక్కడ జరిగిందని తెలుగుదేశం నాయకులు ప్రశ్నిస్తున్నారని తన గ్రామపంచాయతీలో రూ.3 కోట్లతో గత రెండున్నర సవత్సరాల్లో నాడు-నేడు, డ్రైనేజీలు, కాలనీ ఇండ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించిన ఏకైక ప్రభుత్వం వైసిపిది అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం లాగా భూములను దోచుకోలేదని పేర్కొన్నారు. తమ గ్రామపంచాయతీలో ఒక ప్రముఖ తెలుగుదేశం నాయకుడు ప్రభుత్వ భూములను కబ్జా చేసి దర్జాగా తిరుగుతున్నాడని తెలుగుదేశం పార్టీ నాయకులకు ధీటుగా సమాధానం చెప్పారు. అదేవిధంగా 2024లో జగనన్న సీఎం కాకపోతే తన సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీ వెంకటేష్, షరీఫ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-సోమల: పర్యావరణాన్ని పరిరక్షించి మానవ మనుగడకు స్వచ్ఛమైన గాలి, నీరు అందజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రమైన సోమల సచివాలయంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలతో అటవీ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాకేష్, బీట్ ఆఫీసర్లు చంద్రబాబు, రామచంద్రలు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేయడంతో భూమి కలుషితమై సారవంతమైన భూములు కనుమరుగవుతున్నాయని, ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

మదర్ థెరిసా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గంగవరం: ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో జరిగిన ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు 60 మంది పరీక్షలకు హాజరుకాగా 60 మంది పాసైనట్లు కరస్పాండెంట్ రవీంద్రబాబు మంగళవారం తెలిపారు. వీరిలో 52 మంది డిస్టెన్స్‌లో, 8 మంది ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ సునీల్ బాబు, అకడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి అభినందించినట్లు చెప్పారు.

గ్రామాల్లో 'మీ గడపకు మీ ఎమ్మెల్యే'



ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని పసుపత్తూరు గ్రామ సచివాలయ పరిధిలోని నాయనిచెరువు, ఎగువ గొర్రెలదొడ్డి, ఎర్రోనిగుట్ట, నడిమి గొర్రెలదొడ్డి, దిగువ గొర్రెలదొడ్డి, కురప్పల్లి గ్రామాలలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మీ గడపకు మీ ఎమ్మెల్యే కార్యక్రమం జడ్పి ఛైర్మన్ శ్రీనివాసులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి-సోమల: ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి మంగళవారం కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బిఎల్‌ఒలు ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ చేస్తున్నారని, ఇప్పటికీ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోనివారు తమ సచివాలయ పరిధిలోని బిఎల్‌ఒలతో చేయించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా 18 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులు ఓటరు జాబితా నందు ఫారం 6 సమర్పించి ఓటరు నమోదు చేసుకోవచ్చని, ఫారం 7 ద్వారా తొలగింపులు, ఫారం 8 ద్వారా మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిటి ప్రకాష్ బాబు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

డెంగీ జ్వరంపై అప్రమత్తంగా ఉండాలి

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-యాదమరి: డెంగ్యూ జ్వరంపై అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన యాదమరిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల అంతం మన పంతం, మంచి నీటిలో పెరిగే దోమకాటుకు డెంగ్యూ జ్వరం వస్తుంది, ప్రతి శుక్రవారం డ్రైడే పాటిద్దాం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ పగటిపూట మంచినీటిలో పెరిగే దోమ కుట్టడం వలనే డెంగ్యూ జ్వరం వస్తుందన్నారు. కనుక ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంటిలో నిల్వ ఉంచిన మంచినీటిని బయటకు పోసివేసి పాత్రలు శుభ్రం చేసుకుని అనంతరం నీటిని నింపుకోవడంతో దోమల లార్వాలను నశింప చేయవచ్చు అన్నారు. ఎప్పుడైతే దోమల లార్వాలను నశింప చేస్తామో అప్పుడు దోమలను కూడా అరికట్టవచ్చని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

యాదమరి

సోమల: సదుం మండలం చెరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెడ్డివారిపల్లెలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. మంగళవారం వైద్యాధికారిణి గిరీష రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి చరణ్, పర్యవేక్షక సిబ్బంది నీలకంఠ, భాగ్యలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, మనీషా, రమాదేవి, భారతి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కడపనత్తం గ్రామంలో మంగళవారం సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడి, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఆధ్వర్యంలో డెంగ్యూపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు మౌనిక, ఇన్నా, ఏఎన్ఎంలు సుశీల, సుజాత, మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీదేవి ఆశాలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో జరిగింది. కార్యక్రమంలో ఫ్యామిలీ డాక్టర్ రమేష్, క్లస్టర్ పడికల ఆఫీసర్ స్రవంతి, విజయ కుమారి, తుంబకుం సి హెచ్‌ఓ షమీమ్, సబ్ యూనిట్ అధికారి పీరుసాహెబ్, ఎంపిహెచ్‌హెచ్ ఈ ఓ బహస్పతి, రమేష్ బాబు, గ్రామ సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం

ఉపాధి కూలీల సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఉపాధి కూలీలకు గిట్టుబాటు కూలి రావడం లేదని సోమవారం ఉపాధిహామీ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలు నిరసన తెలిపిన విషయం పాఠకులకు విధితమే. దీంతో స్పందించిన నగరి క్లస్టర్ ఏపీడీ శోభన్‌బాబు, ఎంపీడీఓ మోహన మురళీ, ఏపీఓ జాహ్నవి, జేఈ మధు బాబు కలిసి పాదిరికుప్పం గ్రామస్తులు చేస్తున్న ఉపాధిహామీ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం కూలీలకు గిట్టుబాటు ధరపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నగరి క్లస్టర్ ఏపీడీ మాట్లాడుతూ కూలీలు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు పని చేసినప్పుడే కూలీలకు గిట్టుబాటు కలుగుతుందన్నారు. ఇంటి పనుల నిమిత్తం ఉపాధి పనులలో సమయం కేటాయించకపోతే కూలీలకు గిట్టుబాటు కలగదని పేర్కొన్నారు. కూలీలు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రోజువారి కూలీ కనీసం రూ.272 వచ్చేలా పనులు చేయాలని ఆదేశించారు. పని చేయాల్సిన పని గంటలను మొబైల్ ద్వారా ఎన్ఎంఎంఎస్ హాజరు విధానంపై కూలీలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా కూలీలను గ్రూపులుగా విభజించి వారిలో విద్యావంతులను, సెల్‌ఫోన్‌పై అవగాహన ఉన్నవారిని గుర్తించి వారిలో 20 మందికి ఒక మేటును నియమించాలని సూచించినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు చేసిన నిరసనతో టెక్నికల్ అసిస్టెంట్‌ను వేరే పంచాయతీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని చిత్తూరు ఆర్డీఓ సి రేణుక మంగళవారం తెలిపారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నా రు. ఈ సందర్భంగా ఆర్డీఓ, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో కలిసి కార్యాలయం వద్ద ఉన్న చెత్తను ఊడ్చి పరిసరాల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోజు రోజుకీ చెట్లు అంతరించిపో వడం వలన సరైన మంచి వాతావరణం లేక అనేక కష్టాలు పడుతున్నామన్నారు. మన జీవన విధానాన్ని మార్పు చేసుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీరు వధా కాకుండా యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం, చెట్లు పెంపకం, విద్యార్థులకు పర్యావరణంపై తెలియజేయడం, ప్లాస్టిక్ నిషేధించడం, కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోజూ రెవెన్యూ కార్యాలయాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

కల్పవృక్ష వాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు

ప్రజాశక్తి-కార్వేటినగరం: వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజైన మంగళవారం ఉదయం శ్రీవేణుగోపాలుడు కల్పవృక్షవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి శుద్ధి, తోమాల, పంచాంగశ్రవణం నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు కల్పవక్షవాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో విహరిస్తూ, భక్తులచే కర్పూర హారతులను అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, నారికేళ జలాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యాలతో రెండవ గంట నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం వేణుగోపాలస్వామి ఆలయంలో ఉభయ నాంచారుల సమేత శ్రీ వేణుగోపాలునికి నిర్వహించిన కళ్యాణోత్సవం భక్తులకు కనువిందు చేసింది. హాజరైన భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు వేశారు. అనంతరం ఆలయ ఆవరణంలోని అలంకరణ మండపంలో ఉభయ దేవేరులతో పాటు శ్రీవేణుగోపాలుడుని పట్టు వస్త్ర సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించడంతో స్వామి వారు సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో విహరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ మోహన్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయాధికారులు సురేష్ కుమార్, నాగరాజు, కంకణ భట్టు గోపాలాచారి, వేదపండితులు దాసరథి, కిరణ్ భట్టాచార్యులు, సుందరవరదాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-నగరి: బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించాలంటూ మునెప్పనాయుడు కండ్రిగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్ సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్త, గ్రామ వాలంటీర్లతో కలిసి గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకంటే నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక వంటి అనేక కార్యక్రమాలతోపాటు డిజిటల్ విద్యాబోధన చేసి విద్యార్థుల జ్ఞానాభివద్ధికి కషి చేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనాభ్యసనం జరగడంతో కలిగే ఉపయోగాలను ఆయన ఉద్ఘాటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన అనేకమందిని ఉదాహరణలుగా తెలియజేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రేరణ కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ద్రాక్షాయణి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ భువనేశ్వరి, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, మహిళా పోలీసు రజని, అంగన్ వాడీ కార్యకర్త చిట్టెమ్మ, వాలంటీర్లు హరిబాబు, శాతవాహన, భువనేశ్వరి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వేలంలో రూ.1.97 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ద్విచక్రవాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ.1,97,900 లు ఆదాయం వచ్చినట్లు చిత్తూరు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆయోషబేగం తెలిపారు. మంగళవారం కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ద్విచక్రవాహనాల వేలం అనంతరం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎక్సైస్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాల్లో అక్రమంగా సారా తరలిస్తూ పట్టుబడిన 5 ద్విచక్ర వాహనాలను వేలం వేయడం జరిగిందన్నారు. వేలంలో వచ్చిన ఆదాయ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా అక్రమ మద్యం వ్యాపారాలపై ఉక్కుపాదం మోపి 97 శాతం నిర్మూలించామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మకాలు, తయారీలు జరుగుతుంటే వెంటనే ఎక్సైజ్ అధికారుల దష్టికి తీసుకొచ్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగరాజు, ఎస్ఐలు జయశంకర్, భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్ల ప్రదర్శన

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో భద్రపరిచిన జగనన్న విద్యా కానుక కిట్లను మంగళవారం అందంగా అమర్చి ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా సిఆర్పి సోము మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కింద సమవస్త్రాలు, షూలు, బ్యాగులు, బెల్టులు, పుస్తకాలు విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మండలానికి అందిన విద్యా కానుక కిట్లను ప్రదర్శనగా ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో అస్లాం, నారాయణ, కిరణ్ కుమార్, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని సూరయ్య గారి పల్లెలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యాధికారిణి చందన ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత పశువైద్య శిబిరంలో 80 పశువులకు పిడుగుల మందు పిచికారి చేయడం, 15 దూడలకు నట్టల నివారణ మందు తాగించడం, వ్యాధిగ్రస్త పశువులకు చికిత్స చేయడం జరిగిందని వైద్యాధికారిణి తెలిపారు. అనంతరం వైద్యాధికారిణి మాట్లాడుతూ వేసవికాలంలో పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేయడం జరిగిందని, మిశ్రమ దాన అవసరమైన రైతులు తెలియజేసి వివరాలు నమోదు చేయించుకోవాలని తెలిపారు. పశువైద్య సిబ్బంది నరసింహా రెడ్డి, బాబాజాన్, బలరాం, ఆలీ, సుధాకర్ పాల్గొన్నారు.

త్వరలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రెండు యూనిట్లతో త్వరలో డయాలసిస్ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయ ప్రకాష్ అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు హామీ ఇచ్చారు. నారా లోకేష్ హామీ మేరకు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ప్రతినిధులు రెండు డయాలసిస్ యూనిట్‌లను అందించనున్నట్లు తెలిపారు. రెండు వారాలలోగా వీటికి అనువైన ప్రదేశాన్ని గుర్తించి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో డయాలసిస్ రోగులకు పూర్తి ఉచితంగా వైద్య సేవలను అందజేయనున్నట్లు తెలిపారు. అన్న మాటను నిలబెట్టుకున్న నారా లోకేష్ కు వారు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జనార్ధన్, మాజీ సింగల్ విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు వంశి, తెలుగు యువత అధ్యక్షుడు రమేష్, నాయకులు కొండేటి శివ, రమణ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో శ్రీ సల్లాపూరెమ్మ జాతర

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శ్రీ సల్లాపూరెమ్మ జాతరలో భాగంగా మంగళవారం అమ్మ వారికి 108 బిందెల పసుపు నీటితో అభిషేకం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. 17వ తేదీ లక్ష పుష్పాఅర్చన, సహస్ర దీపాలంకరణ, 18వ తేదీ కిషోర్ ఈవెంట్స్‌చే డ్యాన్స్ ప్రోగ్రాం, 19వ తేదీ పుష్పపల్లకి, పుల గేరిగే, 20వ తేదీ వసంతోత్సవం, పాట కచ్చేరి కార్యక్రమాలు కొనసాగుతాయని గ్రామస్తులు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరబోవు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల పని దినాల్లో రూ.10 చెల్లించి దరఖాస్తు ఫారం తీసుకుని, పూర్తి చేసి కళాశాలలో ఆ ఫారం అందించాలని తెలిపారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండూ ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రేపు విగ్రహ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని వైఎస్సార్ డిగ్రీ కళాశాల కొమరగుంట ప్రాంగణంలో కాంస్య వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామిల చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మ రెడ్డి మంగళవారం పాత్రికేయులకు తెలిపారు. కార్యక్రమానికి మండల వైసీపీ నాయకులు, ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

హత్య కేసులో ముద్దాయిల అరెస్ట్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: హత్య కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసినట్టు సీఐ నరసింహారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గత నాలుగు రోజుల ముందు సామచేనుమిట్ట వద్ద జరిగిన భూతగాదాల్లో వడ్డే సుబ్రహ్మణ్యంపై నలుగురు వ్యక్తులు దాడి చేసి హతమార్చారని వారిని సోమవారం రాత్రి బలిజపల్లి వద్ద అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ ఘటనలో వెంకటేష్, సోమశేఖర్, మొగిలయ్య, బి వెంకటేష్‌లను అదుపులో తీసుకుని, అనంతరం వారిని కోర్టుకు తరలించినట్టు తెలిపారు.

8 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల గాంధీ సర్కిల్‌లో సోమవారం సోమల-నంజంపేట మార్గం నందు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు రామచంద్ర యాదవ్, సుధాకర్, అనిల్ కుమార్, నగేష్, ఈశ్వరయ్య, చెన్నకేశవులు, ఉత్తన్న, రమేష్ అనే ఎనిమిది మంది అక్రమంగా సమావేశమై వచ్చి, పోయే వాహనాలను అడ్డగించి రాకపోకలకు అంతరాయం కలిగించారని సోమల హరిజనవాడకు చెందిన రమణయ్య మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సోమల ఇన్‌ఛార్జ్ ఎస్ఐ మారుతి తెలిపారు.

లారీ-కారు ఢీ.. తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-వి.కోట: పలమనేరు-వి.కోట జాతీయ రహదారిలోని జవనపల్లి వంతెన వద్ద మంగళవారం ఎదురు ఎదురుగా వస్తున్న లారీ, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు స్వల్పంగా దెబ్బతినింది. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

- ప్రిన్సిపల్ సెక్రెటరీ, తిరుపతి జిల్లా ప్రత్యేకాధికారి శ్యామలరావు

ప్రజాశక్తి-తిరుపతి అర్బన్: దుర్గసముద్రం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ, తిరుపతి జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్యామలరావు, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేసీ డీకే బాలాజీలతో కలసి పరిశీలించారు. గర్భిణులు, చిన్న పిల్లలకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. లబ్ధిదారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా గర్భిణులకు అందించిన ఆహారంలో ఉడికించిన కోడిగుడ్డు ఇచ్చారని తెలపడంతో తప్పనిసరిగా మెనూలో ఉన్నవిధంగా మునగాకు, లేకుంటే పాలకూరతో కలిపిన గుడ్డు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్ శ్యామలకు సూచించారు. అందుబాటులో ఉన్న రేషన్ సరకులను పరిశీలించారు. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలించి స్థానికంగా ఉన్న సర్పంచ్ ప్రసాద్ రెడ్డికి పలు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఉచితంగా అందించే ప్రయత్నం చేయాలన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ పరిశీలించి మెడికల్ ఆఫీసర్ పద్మజతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మెడికల్ రికార్డులు పరిశీలించారు. దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. తిరుపతి ఆర్డీవో కనక నరసారెడ్డి, డీఎల్‌డీవో ఆదిశేషారెడ్డి, ఎంపీడీవో వెంకటనారాయణ, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి , డీఎంహెచ్‌వో శ్రీహరి, డీఈవో శేఖర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ చెన్నయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ విజయ్ కుమార్, పంచాయతీరాజ్ అధికారి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వేసవి సెలవుల్లో గ్రంథాలయ శాఖలో నిర్వహిస్తున్న వేసవిశిబిరంలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు గ్రంథాలయ అధికారి మీనా కుమారి పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు గ్రంథాలయ శాఖలో మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించడంతోపాటు వారికి ఆంగ్లంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి ఎవరైనా ముందు కొస్తే 9490394867 నంబరును సంప్రదించాలని కోరారు.

IN THE HONOURABLE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No. 374 OF 2021

Between:
ICICI Bank LIMITED ...Plaintiff
AND
K. CHINNA REDDAPPA, ...Defendant

To
K. CHINNA REDDAPPA,
S/o K. Anna Reddy,
Aged: 28 Years, Occ: Business
R/o: H.no: 1-22,
Maddinayani Palli, Chittoor
Near Vinayaka Temple,
A.P-517112 ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **10-07-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate